# లోకంతీరు


RNI NO. TEL/TEL/2018/76342

నిజామాబాద్

స్పెషల్ సంచిక

నిజామాబాద్, కామారెడ్డి | బుధవారం | 01-08-2024 | వెల : 03.00


# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సూపర్ంటెండెంట్ ఎవరు...?








- గత 5 సంవత్సరలుగా ఒకటే నంబర్.......
- ఫోన్ చేస్తే లిఫ్ట్ చేసేది మాత్రం ఆ... మెగాస్టారే....
- ఇంతకు ఆ మెగాస్టార్ ఎవరు...?
- ప్రభుత్వ ఉద్యోగస్తుడా....?
- లేక ఔట్ సోర్సింగ్ ఉద్యోగా....?
- లేక వేరేశాఖకు చెందిన వారా... ?
- సూపరెండేంట్ నంబర్ ఇతని దగ్గర ఎలా...?






నిజామాబాద్ , జులై 31 (లోకంతీరు) : నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో ఎవరికి అర్థము కావడం లేదు..ఆసుపత్రిలో రెగులర్ ఉద్యోగులు ఎంత మంది పని చేస్తున్నారు. ..? అవుట్ సోర్సింగ్ క్రింద ఎంత మంది పని చేస్తున్నారు..? ఆసుపత్రిలో మొత్తం అన్ని విభాగాల్లో ఎంతమంది పనిచేస్తున్నారు..? వీరికి బాస్..మేడమా లేక ..ఆ మెగాస్టారా అర్థము కావడం లేదు. ఈ ప్రభుత్వాసుపత్రిలో అన్ని ఆయననే చూసుకుంటాడు. కరోన సమయంలో కూడా ఫోన్ చేస్తే " మేడమ్ బిజీగా ఉన్నారు తర్వాత ఫోన్ చేయండి అని సమాధానం ఇచ్చేవాడు" విషయం ఏమిటంటే సూపరెండేంట్ నంబర్ ఇతనికి ఎవరు కేటాయించారు..ప్రస్తుతం కూడా అదే నంబర్ ఎలా కొనసాగిస్తున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు తీర్చడానికి సెల్ఫోన్ సౌకర్యం కల్పించింది కానీ నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మాత్రం సూపర్ ఇండెంట్ కు కేటాయించిన నంబరు ఎవరు రిసీవ్ చేసేది...ఎవరు మీరు ఎవరూ అని అడిగితే నేను మేడం పిఏ ని , మీకేం పని కావాలి అని ఎదురు సమాధానం ఇస్తూ ఉంటాడు. మీకు ఏదైనా అవసరం ఉంటే నన్ను అడగండి మేడం గారికి చెబుతాను అంటాడు. కానీ ఇతను ఎవరు మేడం పీఏనా.. ప్రభుత్వ సూపరిమెంట్ పర్ పర్సనల్ అసిస్టెంట్ టా లేక ప్రభుత్వం నియమించిన ప్రభుత్వ ఉద్యోగా ఇప్పటివరకు ఎవరికీ తెలియదు. కానీ అన్ని తానై చూసుకుంటాడు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ సేవా అవార్డులు కూడా తీసుకున్నాడు అంటే ఇతను ఎంత గొప్ప మహానటుడు మెగాస్టార్ అయి ఉండవచ్చు అని ఆసుపత్రి వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇతనికి ఆసుపత్రికి ఎటువంటి సంబంధాలు లేకపోయినా ఉత్తమ ప్రశంస పత్రాలు ఏ క్యాడర్ క్రింద కేటాయించారో.. అటు అధికారులకు ఇటు ప్రజాప్రతినిధులకు అంతుచిక్కని సమాధానం గా మారింది. ఈ మెగాస్టార్ అన్ని తనై చాలా చాకచక్యంగా ఉంటూ అన్నిటినీ మూట కట్టుకుంటాడు ఇంతకీ ఇతను ఎవరు. ఇతని వృత్తి ఏమిటి.....?




# వయనాడ్ విపత్తు బాధితులకు

## రూ.5 కోట్ల విరాళం ప్రకటించిన అదానీ

- వయనాడ్ లో విరిగిపడిన కొండచరియలు
- 200కి చేరిన మృతుల సంఖ్య
- ఈ విపత్తు తనను తీవ్రంగా కలచివేసిందన్న గౌతమ్ అదానీ







నిజామాబాద్ , జులై 31 (లోకంతీరు) : వ్యాపార దిగ్గజం, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ కేరళలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో వందలాది మంది మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో, కేరళ సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.5 కోట్ల భారీ విరాళం ప్రకటించారు. ఈ మేరకు గౌతమ్ అదానీ ట్వీట్ చేశారు. వయనాడ్ లో సంభవించిన విపత్తు అనేకమంది ప్రాణాలను బలిగొనడం తన హృదయాన్ని కలచివేసిందని తెలిపారు. ఈ కష్ట సమయంలో అదానీ గ్రూప్ కేరళకు సంఘీభావం ప్రకటిస్తోందని పేర్కొన్నారు. అందుకే కేరళ ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు మద్దతుగా రూ.5 కోట్ల విరాళం అందిస్తున్నామని గౌతమ్ అదానీ తెలిపారు.కాగా, వయనాడ్ లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 200కి చేరింది. దాదాపు 7 వేల మంది ప్రజలు 50 రిలీఫ్ క్యాంపుల్లో బిక్కుబిక్కుమంటున్నారు.

# రేపు వయనాడ్ లో పర్యటించనున్న రాహుల్ గాంధీ, ప్రియాంక

- -వయనాడ్ లో ప్రకృతి విలయం
- -భారీ వర్షాలు, వరదలతో విరిగిపడిన కొండచరియలు
- -200 మంది మృతి
- -రేపు బాధితులను పరామర్శించనున్న రాహుల్, ప్రియాంక

నిజామాబాద్ , జులై 31 (లోకంతీరు) : వయనాడ్ లో కొండచరియలు విరిగిపడి వందలామంది మృత్యువాతపడడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కదిలిపోయారు.ఆయన మొన్నటివరకు వయనాడ్ ఎంపీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలి ఎన్నికల్లోనూ వయనాడ్ నుంచి పోటీ చేసి గెలిచారు. అదే సమయంలో, రాయ్ బరేలీ నుంచి కూడా గెలవడంతో, ఆయన వయనాడ్ ను వదులుకుని, బరేలీ ఎంపీగా కొనసాగుతున్నారు. తనను ఎంతగానో అభిమానించే వయనాడ్ ప్రజలకు ఇలాంటి దుస్థితి రావడం పట్ల రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రేపు (ఆగస్టు 1) తన సోదరి, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో కలిసి వయనాడ్ లో పర్యటించేందుకు వస్తున్నారు. నేరుగా బాధితులతో మాట్లాడనున్నారు.కొండచరియలు విరిగిపడిన ఘటనలో చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టుగా చెల్లాచెదురైనవారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించనున్నారు. తమ పర్యటనలో భాగంగా రాహుల్, ప్రియాంక మూడు పునరావాస శిబిరాలను సందర్శించనున్నారు. బాధితులకు తమ సంఘీభావం తెలిపి, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు.







వయనాడ్